ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ప్రజా సేవలు - ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సేవలు - సాధారణ పరిపాలన శాఖ – సింగల్ యూనిట్ పరిధిలోని వ్యక్తిగత కార్యదర్శి వరుసలో 2018-'19 ప్యానెల్ సంవత్సరమునకు పదోన్నతిపై ప్రభుత్వ సహాయ కార్యదర్శుల నియామకమునకు అర్హులైన వ్యక్తిగత కార్యదర్శుల జాబితా – ఆమోదించడమైనది - ఉత్తర్వులు జారీ.

సాధారణ పరిపాలన (అ. గో.-ఎఫ్) శాఖ

జీ.ఓ. ఎంఎస్. సంఖ్య:44 తేదీ: 08 -04-2019

క్రింది వాటిని పరిశీలించండి:

1. సాధారణ పరిపాలన (అ.గో.-ఎఫ్) శాఖ, యు. ఓ. సంఖ్య. 327/అ.గో.-ఎఫ్/ఎ3/2018, తేది. 5-11-2018.
2. సాధారణ పరిపాలన (ఏక విభాగం-I) శాఖ, యు.ఓ.సంఖ్య:జి.ఎ.డి.01-SU0SO/11/2018, తేదీ. 14-2-2019.

***

ఉత్తర్వులు:

శాఖాపర పదోన్నతుల కమిటీ తేది. 1-4-2019 న జరిగిన సమావేశములో ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సర్వీస్ రూల్స్, 1998 ప్రకారం సింగల్ యూనిట్ పరిధిలో 2018-'19 ప్యానెల్ సంవత్సరమునకు పదోన్నతికి అర్హులైన వ్యక్తిగత కార్యదర్శుల వివరములు పరిశీలించిన మీదట, ఈ క్రింది వారిని పదోన్నతిపై ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవికి(వ్యక్తిగత కార్యదర్శుల వరుసలో) సిపార్సు చేసినది :

క్రమ సంఖ్య	అధికారి పేరు శ్రీ / శ్రీమతి	ఆర్. పి. సంఖ్య
1	2	3
1	కె. స్వర్ణలత **(ఎస్ సి)**	సి.ఎఫ్.- ఆర్. పి.- 41 **ఎస్ సి**
2	టి. ఎస్. ఆర్. ప్రసాద్	ఆర్. పి. - 44
3	ఎన్. వి. నాగలక్ష్మి	ఆర్. పి. - 45
4	పి. నాగ పద్మావతి	ఆర్. పి. - 46

2. ప్రభుత్వం, 2018-'19 ప్యానెల్ సంవత్సరమునకు వ్యక్తిగత కార్యదర్శి పదవి నుండి పదోన్నతిపై ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవిలో నియమించుటకు శాఖాపర పదోన్నతుల కమిటీ చేసిన సిపార్సుల జాబితాను పరిశీలించి, ఆ జాబితాను సహాయ కార్యదర్శి పదవికి తాత్కాలిక పదోన్నతి కొరకు ఆమోదించడమైనది.

3. 2018-'19 ప్యానెల్ సంవత్సరమునకు వ్యక్తిగత కార్యదర్శి పదవి నుండి ప్రభుత్వ సహాయ కార్యదర్శి పదవికి పదోన్నతి కొరకు తయారు చేసిన ప్యానెల్ జాబితా కేంద్ర, రాష్ట్రములోని వివిధ న్యాయస్థానములలో వ్యాజ్యములు ఉన్నచో, వాటి తుది ఉతర్వులకు లోబడి ఉండును. ఈ జాబితాలో పేరు ఉన్నంతమాత్రమున పదోన్నతికి అర్హులు కారు. ఏర్పడు ఖాళీలకు లోబడి పదోన్నతులు ఉండును.

(ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

శ్రీకాంత్ నాగులాపల్లి

ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)

సాధారణ పరిపాలన(అ. గో.-ఎఫ్) శాఖ వారికి.

//ఉత్తర్వుల మేరకు జారీ చేయడమైనది//

విభాగాధికారి (అ. గో.).